## సర్కారు బడులకు వాటర్ ట్యాంకర్లు



వాటర్ ట్యాంకర్లు అందజేస్తున్న డీడీఎల్ సేవా సంస్థ ప్రతినిధులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 30: డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఔదార్యం చాటింది. సోమవారం మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రస్ట్ చైర్మన్ శరత్‌బాబు, వైస్ చైర్మన్ కిశోర్ ఆధ్వర్యంలో 53 ప్రభుత్వ పాఠశాలలకు ఒక్కో దానికి రూ.15 వేల విలువైన నీటి ట్యాంకర్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో సుశీందర్‌రావు, ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. నీటి ట్యాంకర్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకురావడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, జగన్‌మోహన్‌గుప్తా, శ్రీనివాస్, విజయభాస్కర్‌రెడ్డి, రమేశ్, ఎంఈవో హీర్యానాయక్, వెంకట్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వారికి బీఆర్ఎస్‌తో ఎలాంటి సంబంధం లేదు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30 : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం, శేరిగూడ గ్రామాల నుంచి బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరినట్లు ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని కాంగ్రెస్ చూస్తున్నదని ఆయన అన్నారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారన్నారు. ఓటుతో గుణపాఠం తప్పదన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

తుర్కయాంజాల్, అక్టోబర్ 30 : మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ శ్రీ వేంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సంక్షేమ సంఘం సమావేశంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా బూరం వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా దుడుకు పాండు, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్, సంయుక్త కార్యదర్శిగా ధనంజయరెడ్డి, కోశాధికారిగా హరి నాయక్, కార్యవర్గ సభ్యులుగా సిలివేరు శంకర్, దాసులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రకు పోయి వచ్చేసరికి చోరీ

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 30 : విహారయాత్రకు వెళ్లి ఇంటికి తిరిగొచ్చే సరికి ఇల్లు గుల్లా అయిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..మున్సిపాలిటీ పరిధిలోని మంచాల రోడ్డులోని వరుణ్ ఆస్పత్రి సమీపంలో సరిత అనే మహిళా బ్యాంగిల్‌స్టోర్, లేడీస్ కార్నర్ నడుపుతున్నారు. గత శనివారం చెరువుగట్టుకు వెళ్లి ఆదివారం ఉదయం తిరిగి వచ్చేసరికి బయట తలుపు తాళం లేకుండా ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూసేసరికి అల్మారాలో ఉన్న 4.50 తులాల బంగారం, నగదు కనిపించలేదు. వెంటనే ఆదివారం ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గోవింద్‌రెడ్డి తెలిపారు.



యాచారం: ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఎలిమినేడు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైఎస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి

# గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- విస్తృతంగా గులాబీ శ్రేణుల ప్రచారం
- బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కన్నీళ్లే..
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో తిరిగి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతపట్ల గ్రామంలో ఆదివారం రాత్రి ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. జంగిరెడ్డి కళాబృందం బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను తమ ఆటాపాటల ద్వారా వివరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. గొల్ల కురుమలు గొర్రె పిల్లను, మత్స్యకారులు చేపల వలను ఆయనకు బహూకరించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తిరిగి ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. చింతపట్ల లక్ష్మణ చెరువును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్ర అభివృద్ధి మరో డెబ్బై ఏండ్ల వెనుకకు పోతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయి సామాన్య ప్రజల బతుకు భారంగా మారుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తోడుదొంగలని విమర్శించారు. దళిత బంధు విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇది నిరంతర పక్రియ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు పచ్చి మోసం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బాషా, బీఆర్ఎస్ నాయకులు తలారి మల్లేశ్, లిక్కి నర్సింహారెడ్డి, సింగారం వెంకటయ్య, లిక్కి గోవర్ధన్‌రెడ్డి, చంద్రయ్య, లక్ష్మీపతి, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం

తుర్కయాంజాల్ : బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతున్నది. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ప్రతి రోజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధి బ్రహ్మణపల్లి, కొహెడలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లేశ్, జ్యోతి, రైతుబంధు కో ఆర్డినేటర్ కందాళ బలదేవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి సంపతీశ్వర్‌రెడ్డి, కొండ్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.



తుర్కయాంజాల్: కొహెడలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నం రూరల్ : ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పలు పార్టీల నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్ : అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌కు రెండు కండ్లలాంటివని వైఎస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు.మండల పరిధిలోని పోచారం, ఉప్పరిగూడ, దండు మైలారం, ముకునూరు, రాయపోల్, పోల్కంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



యాచారం మండలం నల్లవెల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

యాచారం : మండలంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. మండలంలోని నల్లవెల్లి, మొగుళ్లవంపు, ధర్మన్నగూడ తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, సభ్యులు బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఓరుగంటి యాదయ్యగౌడ్, జిల్లా రాములు, మారోజు శ్రీనివాస్, మహ్మద్ కాజా, బర్ల కృష్ణ, బొల్లంపల్లి వెంకటేశ్, పాలకూర్ల లక్ష్మీపతిగౌడ్, కాసాని రవి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు.

**ఆదిబట్ల :** ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపిస్తాయని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. మరోమారు ఆదరించి గెలిపిస్తే మరిం త అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణంరాజు, మౌనిక, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా ఎవరికీ లేదు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 30 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని చర్లపటేల్‌గూడ, పోల్కంపల్లితో పాటు మంచాల, యాచారం మండలాల నుంచి పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఇబ్రహీంపట్నంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తుర్కయాంజాల్ : బ్రహ్మణపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఆదిబట్ల : మంగల్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం